చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పల్లా సుందరరాంరెడ్డి

మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 27: మండలంలోని కోలుకొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మార్కెట్ మాజీ డైరెక్టర్ బోనగిరి యాకస్వామి తండ్రి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, కోతి ప్రవీణ్, మహ్మద్ ఖాసీంతో పాటు పలువురు నాయకులు చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుతాటి నర్సింహులు, పాము మోహన్, నాగన్న, మైసారావు, కన్న రాంమూర్తి, బొట్టు ఇంద్రస్వామి, మాసంపల్లి సతీశ్, నలుగురి పరశురాములు, సామ్రూట్, ప్రదీప్, అరుణ్ పాల్గొన్నారు.

సిద్ధేశ్వరుడిని దర్శించుకున్న పాలక మండలి సభ్యురాలు

పూజలు చేస్తున్న కల్యాణి, నరేష్ దంపతులు

బచ్చన్నపేట, అక్టోబర్ 27: మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వర స్వామిని ఆలయ పాలక మండలి సభ్యురాలు జంగిటి కల్యాణి, నరేశ్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. కల్యాణి మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశానని తెలిపారు. మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో అందరూ బాగుండాలని దేవుడిని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, అక్టోబర్ 27: మండలంలోని సాల్వాపూర్‌లో ఈనెల 28న ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని వారు కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్యశిబిరంలో లయన్స్‌క్లబ్ సభ్యులు

రఘునాథపల్లి, అక్టోబర్ 27: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి అన్నివర్గాల ప్రజలకు ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్, లక్ష్మణ్, రవికుమార్, కృష్ణకుమార్, రహీంపాషా పాల్గొన్నారు.

మృతుడి కుటంబానికి ఆర్థిక సాయం

జఫర్‌గఢ్, అక్టోబర్ 27 : మండలంలోని తమ్మడపల్లి(జీ) కి చెందిన కుందారపు కమలాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో మండలం లోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదువుకున్న మిత్రులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కమలాకర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.24 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి రాజు, కిరణ్‌కుమార్, సతీశ్, విజయ్‌కుమార్, యాదగిరి, శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీనివాస్, సునిల్, భిక్షపతి, సారయ్య, లోకిని కవిత, సంపత్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జఫర్‌గఢ్, అక్టోబర్ 27 : మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. అనంతరం పాఠశాలకు రూ.25 వేలు విలువైన మైక్‌సెట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు సదానంద్, కుమారస్వామి, నాగయ్య, మల్లారెడ్డి, సుదర్శన్‌రావు, రాజు, గిరిజ, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గౌడ సంఘం అధ్యక్షుడిగా కప్పల లింగయ్య

కొడకండ్ల, అక్టోబర్ 27 : మండలంలోని నర్సింగపురంలో ఆదివారం గౌడ సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కప్పల లింగయ్య గౌడ్‌ను ఎన్నుకున్నారు. మొత్తం 91 మంది సభ్యులకుగాను 89 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రత్యర్థి నూనె ముంతల ఎల్లాగౌడ్‌పై కప్పల లింగయ్య నాలుగు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కప్పల లింగయ్య మట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన గౌడ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ ట్యాంకర్ బోల్తా

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 27 : మండలంలోని తాటికొండ శివారు జిట్టిగూడెం తండాలో వాటర్ ట్యాంకర్ బోల్తా పడింది. తండాలో ఓ కార్యక్రమానికి నునావత్ సిద్దు అనే వ్యక్తి వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు తీసుకెళ్తుండగా ప్రమాధవశాత్తు ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

అత్యవసర వైద్యసేవలకు ఆలస్యం..

- 108 వాహనాల కొరత
- జిల్లాకు12 అవసరముండగా ఉన్నవి ఏడు మాత్రమే..

అత్యవసర సేవలకు స్టేషన్‌ఘన్‌పూర్‌లో వినియోగిస్తున్న 108 వాహనం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 27 : రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు అత్యవసర వైద్యం అందించేందుకు వినియోగిస్తున్న 108 వాహనాలు జిల్లాకు సరిపడినంత లేవు. ఫలితంగా బాధితులు ప్రైవేట్ అంబులెన్సులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దుస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఆవిర్భవించిన జనగామ జిల్లాలో 12 మండలాలు ఏర్పడ్డాయి. మొత్తం 191 గ్రామాల్లో 5,66,376 జనాభా ఉంది. మండలానికో 108 వాహనం అవసరం ఉండగా ప్రస్తుతం ఏడు వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వెంటనే దవాఖానకు తరలించాలంటే ఇబ్బందులు నెలకొంటున్నాయి. స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్, పాలకుర్తి, రఘునాథపల్లి, దేవరుప్పుల, జనగామ మండలాల్లో 108 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. లింగాలఘనపురం, బచ్చన్నపేట, తరిగొప్పుల, చిల్పూరు మండలాలకు కేటాయించలేదు. నర్మెట మండలానికి చెందిన 108 వాహనం నాలుగేళ్ల క్రితం షార్ట్ సర్యూట్‌తో దగ్ధమైంది. దానికి ఇన్సూరెన్సు ఉన్నప్పటికీ మరో వాహనం రాకపోవడంతో మండల ప్రజలు అత్యవసర వైద్యానికి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో రెండు వాహనాలు అవసరముండగా అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో కేవలం ఒకే వాహనం వినియోగిస్తున్నారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మండలాల్లో గోల్డెన్ అవర్స్ (సరైన సమయానికి) వాహనం చేరుకోలేక పోవడంతో బాధితులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కొన్ని సార్లు ఘటనా స్థలానికి చేరుకునే సరికి ఆలస్యం కావడంతో బాధితులు 108 సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉదంతాలు తరుచూ వెలుగు చూస్తున్నాయి.

వాహనాల కొరతతో రోగుల పాట్లు

జిల్లాలో తగినన్ని 108 వాహనాలను ప్రభుత్వం సమకూర్చకపోవడంతో ఆయా మండలాల ప్రజలు వైద్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ నెల 21న రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌కు చెందిన అంగన్‌వాడీ ఆయా బబ్బుల ఎలేంద్ర స్టేషన్ ఘన్‌పూర్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి రాగా చాతి నొప్పి వచ్చింది. దీంతో స్థానిక దవాఖానలో ఆమెకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో ఆర్థిక భారమైనా ప్రైవేటు అంబులెన్స్‌లో వెళ్లారు. స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన108 వాహనం గత నెలలో 13 వేల కిలో మీటర్లు ప్రయాణించగా, జిల్లా మొత్తంలో 153 కేసులను వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించింది. అయితే కొత్తగా 108 వాహనాలను జిల్లాకు కేటాయించకపోవడంతో రోగులు నానా పాట్లు పడుతున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందేలా మరిన్ని వాహనాలను తెప్పించేలా కృషి చేయాలని కోరుతున్నారు.

ప్రైవేటు అంబులెన్స్ కోసం ఎదురు చూస్తున్న అంగన్‌వాడీ ఆయా ఎలేంద్ర (ఫైల్)

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గిరిజన పాఠశాల విద్యార్థి

వెంకన్నను అభినందిస్తున్న హెచ్ఎం లచ్చిరాంనాయక్

జనగామ రూరల్, అక్టోబర్ 27 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 20న హనుమకొండలోని జవహర్‌లాల్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జనగామ మండలం చంపక్‌హిల్స్‌లోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జే వెంకన్న ఆటల్లో ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాంనాయక్ తెలిపారు. ఈనెల 28 నుంచి 30 వరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని జేఎన్ఎన్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు వెంకన్న హాజరవుతాడని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకన్నను హెచ్ఎంతోపాటు ఫిజికల్ డైరెక్టర్ ఉపేందర్, ఉపాధ్యాయులు వాసు నాయక్, రతన్‌సింగ్, సరోజన, జయరాం, రాములు, రాజయ్య, స్వరూప, పరమేశ్, సారయ్య, వీరన్న, శత్రు, వార్డెన్ హరిచంద్ అభినందించారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా లవకుమార్

చిల్పూరు,అక్టోబర్ 27 : ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని వెంటాద్రిపేటకు చెందిన మంతెన లవకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టిప్రమోద్‌కుమార్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

పట్టా అందుకుంటున్న పోలోజు నరేశ్

నరేశ్‌కు డాక్టరేట్

బచ్చన్నపేట అక్టోబర్ 27: మండలంలోని దుబ్బకుంటపల్లికి చెందిన పోలోజు నరేశ్ తమిళనాడులోని అన్న యూనివర్సిటీలో ఇన్‌పర్‌మేషన్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ 45వ స్నాతకోత్సవం అదివారం ఘనంగా నిర్వహించారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చేతుల మీదుగా నరేశ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. దీంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

మృతుల కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

బచ్చన్నపేట, అక్టోబర్ 27: మండలంలోని కట్కూర్‌కు చెందిన ముసిని శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న 1989-90 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం రూ.40 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బల్ల శ్రీనివాస్, సత్యనారాయణ, గొడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రానికి చెందిన జీ నాగేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విష యం తెలుసుకున్న 1978-79 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.43 వేలు అందించారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని శ్రీమన్నారాయణపురానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు తిప్పారపు భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న 2000-01 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.23 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిర్రు నగేశ్, గ్యార నాగరాజు, గడ్డం సుజాత, గర్వందుల వేణు, మల్కపురం కుమార్, గాజులపాటి వీరోజీ, మోహన్, బిర్రు నాగరాజు పాల్గొన్నారు.

దేశరక్షణలో ప్రతివ్యక్తి యూనిఫాం లేని పోలీసే : ఏసీపీ

రక్తదాతలకు సర్టిఫికెట్లు ఇస్తున్న ఏసీపీ భీంశర్మ

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు, అక్టోబర్ 27 : దేశ రక్షణలో ప్రతి వ్యక్తి యూనిఫాం లేని పోలీసేనని ఏసీపీ భీంశర్మ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, లింగాలఘనపురం మండలాలకు చెందిన 102 మంది 102 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందించారు. చిల్పూరు ఎస్సై నవీన్‌కుమార్‌తోపాటు పోలీస్ సిబ్బంది, మహిళలు రక్తదానం చేశారు. అనంతరం ఏసీపీ భీంశర్మ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని అన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ రక్షణలో యువత ముందుండాలని ఆయన కోరారు. సంఘ విద్రోహులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్, జనగామ రూరల్ సీఐలు జీ వేణు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు వినయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, ముగ్గుం, కుమారస్వామి, శ్రీనివాస్, మారుతి, రాఘవేందర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చిల్పూరు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, మల్కాపూర్ కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, పిట్టల రాకేశ్, మాటూరి శివకృష్ణ, తాళ్లపల్లి ప్రసాద్-పల్లవి దంపతులు, రాజ్‌కుమార్, రాజేశ్, రాంబాబు, నవీన్, వాసు రక్తదానం చేశారు.

పెండింగ్ బిల్లులపై స్పష్టత ఇవ్వని సర్కారు : టీపీటీఎఫ్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 27 : ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు పెండింగ్ కరువు భత్యం (డీఏలు)కు గాను కేవలం ఒక్కటే చెల్లించడానికి నిర్ణయం తీసుకోవడం సరికాదని, దీంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు డీఏల్లో కేవలం ఒక్కటే విడుదల చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపుపై స్పష్టత ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డీఏలకు ఆర్థిక పరిస్థితి ఆటంకం అవుతుందా? అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలిపారు.

సీపీఐ నేత జనార్ధన్ మృతి

జనార్ధన్ (ఫైల్)

జనగామ చౌరస్తా, అక్టోబర్ 27 : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్(70) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయనకు భార్య భాగ్యమ్మతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. పేదల పక్షపాతిగా జనార్ధన్ ప్రజలందరికీ సుపరిచితులు. అనేక ప్రజాఉద్యమాల్లో జనార్ధన్ క్రియాశీలకంగా పోరాడారు. స్థానిక సంజయ్‌నగర్ చమాన్ వద్ద ఉన్న వారి స్వగృహంలో మృతదేహాన్ని సందర్శకుల నిమిత్తం కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంచారు. సోమవారం మధ్యాహ్నం అంత్యక్రియలు పూర్తవుతాయని బంధుమిత్రులు తెలిపారు.

టీజీఈ జేఏసీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కమిటీ బాధ్యులను సన్మానిస్తున్న ఉద్యోగులు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 27 : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) జిల్లా నూతన కమిటీని ఆదివారం స్థానిక టీఎన్జీవోస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జేఏసీ జిల్లా చైర్మన్‌గా మహ్మద్ ఖాజా షరీఫ్ (టీఎన్జీవోస్), సెక్రెటరీ జనరల్‌గా ఎన్ కోర్నెలియస్ (టీజీవోస్), అడిషనల్ సెక్రెటరీ మహిపాల్‌రెడ్డి (పీఆర్టీయూ), కో-చైర్మన్‌గా పీ చంద్రశేఖర్‌రావు (టీఎస్ యూటీఎఫ్), డిప్యూటీ సెక్రెటరీ జనరల్‌గా పీ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం కమిటీ చైర్మన్, సెక్రెటరీ జనరల్‌ను గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, ఫహీన్, శ్రీధర్, రాజు, రవీందర్, భాస్కర్, రామ్‌రెడ్డి, రాజయ్య, మహేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, మధు, శ్రీనివాస్, పరశురాములు, శ్రీనివాస్, యాదగిరి, శ్రీధర్, హఫీజ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లిపై కాంగ్రెస్ చిల్లరమాటలు

- యాకాంతారావుపై చర్యలు తీసుకోవాలి
- జీసీసీ మాజీ చైర్మన్ మోహన్‌గాంధీనాయక్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గాంధీనాయక్

పాలకుర్తి, అక్టోబర్ 27: పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చిల్లర మాటలు మానుకోవాలని జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూటకో పార్టీ మార్చి కాంగ్రెస్‌లో చేరిన కొందరు నాయకులు కూడా దయాకర్‌రావును విమర్శించడం సిగ్గు చేటన్నారు. దయాకర్‌రావు దయతోనే యాకాంతారావు, రాఘవరావు రాజకీయాలు చేశారనే విషయం మార్చిపోవద్దని ఆయన హితవు పలికారు. యాకాంతారావుపై డీసీపీ వారం రోజుల్లో చర్యలు తీసుకోకుంటే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బుల్లెట్ బండిపై యాకాంతారావు పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లి ఎస్సైని కలిశాడని, కావాలంటే పోలీసులు సీసీ పుటేజీలు చూడాలని సూచించారు. గిరిజన యువకుడు లకావత్ శ్రీను మృతికి కారణమైన యాకాంతారావుతో కలిసి కాంగ్రెస్ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించడం బాధాకరమన్నారు. శ్రీను మృతికి నిరసనగా గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తే కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. శ్రీను ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఎందుకు భేరసారాలు ఆడారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే యాకాంతారావును తక్షణమే కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీను కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు బానోత్ మహేందర్, లకావత్ వెంకట్, మాజీ సర్పంచ్ ధరావత్ మహేశ్, మాజీ ఎంపీటీసీ లావుడ్యా దేవేందర్, పాలకుర్తి పట్టణ కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ, బీరెల్లి రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



సిద్దెంకిలోని కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం

కొనుగోలు కేంద్రానికి ధాన్యం రాసులు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

జనగామ రూరల్, అక్టోబర్ 27 : మండలంలోని సిద్దెంకిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ఎట్టకేలకు ధాన్యం తరలి వస్తున్నది. పది రోజుల క్రితం ఐకేపీ నేతృత్వంలో ఇక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా మొన్నటి వరకు ధాన్యం రాకపోవడంతో 'వెలవెలబోతున్న కొనుగోలు కేంద్రం' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ఆదివారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు, మహిళా సంఘం సభ్యులు గన్నీబ్యాగులు తెప్పించారు. దీంతో పలువురు రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్లలో తీసుకొచ్చారు. కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఐకేపీ నిర్వాహకులు కోరారు.

ఐఎన్ఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజిరెడ్డి

బచ్చన్నపేట, అక్టోబర్ 27: ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జనగామ పట్టణానికి చెందిన మొగుళ్ల రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదివారం నియామక పత్రాన్ని అందించారు. రాజిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు అభినందించారు. రాజిరెడ్డి మాట్లాడుతూ తనకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కంటి తుడుపుగా కరువు భత్యం : యూటీఎఫ్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆరు విడుతల కరువుభత్యం విడుదల చేయాల్సి ఉండగా, కంటితుడుపుగా ఒకటే విడుదల చేయడం శోచనీయమని యూటీఎఫ్ పేర్కొంది. ఆదివారం డివిజన్ కేంద్రంలో జరిగిన యూటీఎఫ్ మండల మహాసభకు జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా కరువు భత్యం విడుదల చేయడంలో, పీఆర్సీ అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టి శ్రీనాథ్, గుగులోత్ ఫకీర్ దాస్, కోరుకొప్పుల రాజు, ముడిది రాము, తాళ్లపల్లి నీలకంఠం, మహ్మద్ సలావుద్దీన్, మడికంటి పూర్ణచందర్, చైతన్య పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్న